

19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 14 ఆగస్టు 2025 పేజీలు : 8

## పారదర్శకంగానే
# టెండర్ల నిర్వహణ

**-ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలు అర్థరహితం**

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణకుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 13:** ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగానే గురుకులాలకు సరఫరా అయ్యే కోడిగుడ్ల టెండర్లను నిర్వహిస్తున్నామని, ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలు అర్థరహితమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజి గెస్ట్ హౌజ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురుకులాలకు సరఫరా చేసే కోడిగుడ్ల టెండర్లను నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా ఆన్లైన్లో చేపట్టామని, గురుకులాలకు కనీసం కోడిగుడ్లు కూడా సరఫరా కాలేదని, అప్పుడే రూ.600 కోట్ల అవినీతి జరిగిదంటూ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జీవో 17 గురించి మాట్లాడుతున్న ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్, జివో సారాంశాన్ని తెలుసుకొని మాట్లాడాలని, వాస్తవాలను వక్రీరించే విధంగా మాట్లాడితే సహించేదిలేద న్నారు. ఆయన బిఎస్పీలో ఉన్నప్పుడు ఒకలా...బిఆర్ఎస్లో ఉన్నప్పుడు మరోలా మాట్లాడుతున్నారని, గతంలో బిఎస్పీలో ఉన్న సమయంలో మాజీ సీఎం కేసిఆర్పై చేసిన వ్యాఖ్యలు గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. దశాబ్దకాలంలో మాజీ సీఎం కేసిఆర్ ఎప్పుడైనా గురకులాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్న పాపానపోలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గురుకులాల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టామని, సీఎం ఆదేశాల మేరకు నెలలో ఒకసారి స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్. అధికారులు, ప్రజాప్రతినిధులు గురుకులాలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నారన్నారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 200 శాతం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచామన్నారు. గత పదేళ్లలో కేంద్రం నుండి గురుకులాలకు రావాల్సిన నిధులను తేవడంలో బిఆర్ఎస్ నాయకులు నిర్లక్ష్యం వహించారని, ఇటీవలే కేంద్ర మంత్రి రాందాస్ను కలిసి రాష్ట్రంలో గురుకులాలకు నిధులు కేటాయించాలని విన్నవించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి తరానికి సర్వాయి పాపన్న
# జీవితం స్ఫూర్తిదాయకం

**-రాష్ట్ర బిసి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**-జగిత్యాలలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహా ఆవిష్కరణ**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 13 :** నేటి తరానికి సర్దార్ సర్వాయి పాపన్న జీవితం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర బిసి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ మంత్రి గోడి సెల రాజేశం గౌడ్, మాజీ జడ్పీ చైర్పర్సన్ తుల ఉమలతో కలసి ఆవిష్కరించి, జంక్షన్కు సర్వాయి పాపన్న జంక్షన్ గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వృత్తిరీత్యా కల్లుగీత కార్మికుడైనా సైన్యంలో సామాజిక న్యాయం పాటించి గోల్కొండ కోటను జయించారన్నారు. ఆయన చూపిన సామాజిక న్యాయాన్ని పాటిస్తూ భవిష్యత్తులో బహుజనులు అధికారం వైపు నడవాలని, ఆయన విగ్రహా ఆవిష్కరణ అందరికి స్ఫూర్తినిస్తుందన్నారు. సేఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో 40లక్షల ఈత మొక్కలు, 5లక్షల తాటి మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని కేబినేట్ నిర్ణయించిందన్నారు. గౌడ హాస్టల్కు స్థలం కేటాయించి, భవన నిర్మాణానికి నిధుల మంజూరుకు ప్రభుత్వానికి విన్నవిస్తానన్నారు. అనంతరం మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ కుమార్, వివేక్ వెంకటస్వామి. మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డిలు సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘ అధ్యక్షుడు డా. గొల్లపల్లి చంద్ర శేఖర్ గౌడ్, మండలాల గౌడ సంఘ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలిద్దాం
# భావితరాలకు మంచి భవిష్యత్తుని అందిద్దాం

**-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**-జిల్లా పోలీస్ కార్యాలయంలో, విద్యాసంస్థలలో మాధకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 13 :** మాధకద్రవ్యాలపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నాషా ముక్త్ భారత్ అభియాన్ ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోనీ విద్యాసంస్థల్లో మాధకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు.జిల్లా పోలీస్ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన మాధకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో కలసి పాల్గొన్న జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూనేను మాధకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఎవ్వరూ డ్రగ్స్ భారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందిస్తానని, డ్రగ్స్ రహిత సమాజాన్ని లక్ష్యంగా పెట్టుకున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను అంటూ అట్టి ప్రతిజ్ఞను ఎస్ పిఅందరి తో చేయించారు.డ్రగ్స్ నిర్మూలనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్తు అందిద్దామని ఎస్ పి

-2లో

## డిగ్రీ కాలేజ్‌ను ప్రారంభించిన
# మంత్రి వివేక్ వెంకటస్వామి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 13.** మందమర్రి పట్టణంలో కార్మెల్ గ్రూపు ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ వారు స్థాపించిన కొత్త కార్మెల్ డిగ్రీ కాలేజ్ ను తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి గారికి విద్యార్థులు, స్కూల్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంలో మంత్రి వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ కార్మెల్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్. 63 సంవత్సరాల నుంచి మందమర్రి పిల్లలకు మంచి విద్యను నేర్పిస్తుంది విద్యనే కాకుండా క్యారెక్టర్ బిల్డ్ చేసుకోవడానికి ఒక మంచి క్రమశిక్షణ ఇవన్నీ కూడా ఈ కార్మెల్ గ్రూప్ ఆఫ్



ఇన్స్టిట్యూషన్స్ నేర్పిస్తుందని తెలియజేశారు . ఈ ప్రాంతంలో డిగ్రీ కాలేజ్ కొరత ఉన్నది ఈ డిగ్రీ కళాశాల ప్రారంభం అవ్వడం వలన విద్యార్థులకు చాలా మంచి అవకాశం ఉంటుందని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు ఈ కాలేజ్ తెరుచుకోవడంతో ఇక్కడి పిల్లలకు ఉన్నత చదువుల అవకాశాలు పెరుగుతాయి. మంచి విద్య అందించడానికి ఇది ఉపయోగపడుతుందని తెలియజేశారు. దీనితోపాటు కాంగ్రెస్ ప్రజా పాలనలో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రాంతంలో మంచి విద్యను అందించడానికి 10వేలా టీచర్లను భర్తీ చేశారని దీనితోపాటు 200 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్

-2లో

## డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలిద్దాం భావితరాలకు మంచి భవిష్యత్తుని అందిద్దాం

**మొదటి పేజీ తరువాయి..**పిలుపునిచ్చారు.ప్రతి విద్యార్థి,యువత యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారి మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. సమాజంలో మాదక ద్రవ్యాలు సమూలంగా నిర్మూలించటలో యువత,ప్రజలు పోలీసువారికి సహకరించుటలో కీలక పాత్ర పోషించాలని కోరారు.జిల్లాలో అక్రమంగా గంజాయి సేవించిన, క్రయవిక్రయాలు జరిపిన,కఠిన చర్యలు తప్పవని ఈసందర్భంగా ఎస్పీ మహేష్ బి గీతే హెచ్చరించారు.గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ లు ,నార్కొటిక్ జాగిలాలతో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ గంజాయి రవాణాపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారని తెలిపారు.జిల్లాలో ఈసంవత్సరం 40 కేసుల్లో 98 మందిని అరెస్ట్ చేసిన 3.700 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి సమాచారం అందించి గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఎస్ పి కోరారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి పద్మ,సి.ఐ లు నటేష్,రవి,ఆర్.ఐ లు రమేష్, మధుకర్, యాదగిరి,ఎస్.ఐ లు శ్రీకాంత్, ప్రేమానందం, జునైద్, శ్రవణ్, శ్రీనివాస్, రమేష్,పోలీస్ సిబ్బంది,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ కాలేజీను ప్రారంభించిన మంత్రి వివేక్ వెంకటస్వామి

**మొదటి పేజీ తరువాయి..**మంచి విద్యను అందించడానికి పనులు జరుగుతున్నట్లు తెలిపారు అంతేకాకుండా డిస్టిక్ కలెక్టర్ తో కలిసి మారుమూల ప్రాంతాలలో ఉండే స్కూల్స్ పై నిధులు పెట్టి మరమ్మతులు చేయించి పేద మధ్యతరగతి వాళ్లకు మంచి విద్యను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు పట్టణ, పల్లెల్లో విద్యా సదుపాయాలు పెంచడానికి ప్రభుత్వం కట్టుబడిఉంది అని ఈ సందర్భంలో మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో జోరు వర్షాలు

### ఆకేరు వాగులోని చెక్‌డ్యాం వెరీదుగా వరద నీరు

**ఖమ్మం, ఆగస్ట్ 13(చురకలు):** జిల్లాలో రెండు రోజులుగా జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. భారీగా వరద రావటంతో పాలేరు జలాశయం మత్తడి దుంకి ప్రవహించింది. సాయంత్రం 18,500 క్యూసెక్కులకు వరద ఉధృతి పెరగటంతో అలుగు ఉప్పొంగుతోంది. ఆ స్థాయి వర్షాలు మున్నేరు ఎగువన కురిసి ఉంటే ఇప్పటికే వాగు ఉగ్రరూపం దాల్చేదే. ఆకేరు వాగులోని చెక్‌డ్యాం వెరీదుగా వరద నీరు పారుతోంది. పరిసరాల్లోని చెరువులు నిండటానికి సిద్ధంగా ఉన్నాయి. ఎగువ నుంచి వరద వస్తుండటంతో మున్నేరులో ప్రస్తుతం పది అడుగుల వద్ద నీరుంది. ఆకేరు పరిసరాల్లో వర్షం కురిస్తే రాత్రి వరకు 14అడుగులకు చేరుకుంటుందని నీటిపారుదలశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మున్నేరు వరద విలయంతో గతేడాది సెప్టెంబరు 1న ఖమ్మం జిల్లాకేంద్రం అతలాకుతలమైంది. పరీవాహక కాలనీల్లోని ఇళ్లు నీట మునగటంతో జరిగిన నష్టం నుంచి పేదలు ఇంకా కోలుకోలేదు. నాటి విషాద దృశ్యాలను తలచుకుంటే ఒళ్లు జలదరిస్తుందని, భారీ వర్షాలు కురవనున్నాయని తెలిస్తే వణుకు పుడుతోందని బాధితులు ఆందోళన చెందుతున్నారు. భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణశాఖ హెచ్చరించటంతో అప్రమత్తమయ్యారు. గతంలో మున్నేరుకు వచ్చే వరదను అంచనా వేయకపోవటంతోనే రాత్రికిరాత్రే ఉపద్రవం ఎదురైంది. ఈసారైనా అధికారులు అప్రమత్తంగా ఉంటూ.. ఆకేరు వాగు, ఎగువనున్న చెరువులను ఎప్పటికప్పుడు పరిశీలించి వరద రాకను పసిగట్టి ప్రజలకు సూచనలిస్తేనే ముప్పు తప్పుతుంది. ఈనెల 14నుంచి 17వరకు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరించింది. అధికారులకు సెలవులు రద్దు చేస్తున్నామని కలెక్టర్ అనుదీప్‌ప్రకటించారు. యంత్రాంగం కార్యస్థానంలో ఉండాలన్నారు.

## కొలిక్కిరాని సినీ కార్మికుల సమస్య

**హైదరాబాద్,ఆగస్ట్13(చురకలు):** సినీకార్మికుల వేతనాల పెంపు అంశం ఇంకా కొలిక్కి రాలేదని నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు తెలిపారు. నిర్మాతలు, ఫెడరేషన్ నాయకుల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని, మరో రెండు, మూడు సార్లు చర్చలు జరగాల్సి ఉందన్నారు. పని విధానాలకు అంగీకరిస్తే వేతనాలు పెంచేందుకు నిర్మాతలు సుముఖంగా ఉన్నట్లు- చెప్పారు. వేతనాలు పెంచాలని గత కొద్దిరోజులుగా ఫెడరేషన్ వాళ్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే, నిర్మాతల నుంచి కొన్ని షరతులు ఉన్నాయి. ముఖ్యంగా 2018, 2022లలో జరిగిన అగ్రిమెంట్స్‌లో ఉన్న రెండు షరతులను వాళ్లు అమలు చేయడం లేదు. ముందు వాటిని ఒప్పుకోవాలి.

# అత్యవసర సేవలకు సిద్దంగా ఉండాలి

### భారీ వర్షాల నేపథ్యంలో మంత్రి దామోదర ఆదేశం



**హైదరాబాద్,ఆగస్ట్13(చురకలు):** రాష్ట్రానికి 3 రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నందున ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు, ఆర్ఎంవోలు, మెడికల్ ఆఫీసర్లు, డాక్టర్లు, సిబ్బంది ఈ మూడు రోజులు కచ్చితంగా హాస్పిటల్స్ లోనే ఉండాలన్నారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు- చేసుకోవాలన్నారు. అందరి సెలవులు రద్దు చేయాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు, గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్టిమే-టె-డ్ డెలివరీ డేట్ దగ్గరగా ఉన్న గర్భిణులను హాస్పిటల్స్‌లోని బర్త్ వెయిటింగ్ రూమ్స్‌కు తరలించి సేవలందించాలన్నారు. అంబులెన్స్‌లు, 102 వాహనాలు అన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, ఎక్కడ ఎమర్జెన్సీ ఉన్నా తక్షణమే వెళ్లి పేషెంట్‌ను తరలించేలా డ్రైవర్లు, ఈఎంటీ-లను 24 గంటలు అందుబాటు-లో ఉంచుకోవాలన్నారు. హాస్పిటళ్లలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, పవర్ కట్ అయిన మరుక్షణమే జనరేటర్స్ ప్రారంభించి రోగులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఎలక్ట్రీషియన్లను 24 గంటలు హాస్పిటల్‌లో అందుబాటులో ఉంచుకోవా లన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో హాస్పిటల్స్ లోపలికి నీరు చేరకుండా, నిల్వ ఉండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులంతా ఈ మూడు రోజులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

# గురుకులాలపై ఇంత దిగజారుడు విమర్శలా



**జగిత్యాల,ఆగస్ట్13(చురకలు):**గురుకులాలకు కోడిగుడ్ల సరఫరా చేసేందుకు జరిగిన టెండర్లలో రూ.600 కోట్ల అవినీతి జరిగిందంటూ బిఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మండిపడ్డారు. జగిత్యాల మెడికల్ కళాశాల అతిథి గృహంలో బుధవారం ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ..కోడిగుడ్ల సరఫరాకు సంబంధించి టెండర్ ప్రక్రియ జరుగుతోందని, టెండర్ ప్రక్రియలో ఉండగా రూ.600 కోట్ల అవినీతి ఎలా జరిగిందో స్పష్టం చేయాలని నిలదీశారు. ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తెలిసీ తెలియక మాట్లాడితే సహించేది లేదన్నారు. గురుకులాల కార్యదర్శిగా పనిచేసిన ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ తన పదవికి రాజీనామా చేసి బిఎస్‌పి నేతగా గురుకులాల విషయంలో, పరిపాలనలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై ఎన్ని విమర్శలు చేశారో గుర్తుచేసుకోవాలని హితవు పలికారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరోజైనా కెసిఆర్, మంత్రులు గురుకులాలకు వెళ్లి విద్యార్థుల కష్ట సుఖాలను తెలుసుకునే ప్రయత్నం చేశారా, వారితో కలిసి ఏనాడైనా భోజనం చేశారా అని నిలదీశారు. గురుకులాల్లో తరచూ ఫుడ్ పాయిజన్ ఎందుకు అవుతుందనే విషయంపై లోతుగా విచారణ చేపట్టి అల్యూమినియం పాత్రల వల్లే జరుగుతుందని గుర్తించామని అన్నారు. వాటి స్థానంలో రూ.7 కోట్లు- వెచ్చించి స్టీల్ వంట పాత్రలను అందించామని అన్నారు. గురుకులాలకు గత ప్రభుత్వం బకాయి పడ్డ రూ.400 కోట్లు- తమ ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. బకాయి లేనివి లేకుండా చేసేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి గురుకులాల బకాయిలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. జిఓ 17 గురించి పూర్తి అవగాహన లేని ప్రవీణ్‌కుమార్ అవినీతి జరిగిందంటూ మాట్లాడటం చూస్తే ఆశ్చర్యం వేస్తోందని అన్నారు. ఆయనతో మాట్లాడిరచిన వారు కూడా వాస్తవాలు తెలుసుకోవాలని చురకలంటించారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి,మైనారిటీ-విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యనందించాలనే గొప్ప సంకల్పంతో తమ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను మంజూరు చేసిందని అన్నారు. రూ.200 కోట్లతో 25 ఎకరాల స్థలంలో అన్ని హంగులతో కూడిన భవనాన్ని నిర్మించేందుకు -టెండర్ ప్రక్రియ చేపడుతున్నట్లు- తెలిపారు. తమది సంక్షేమ ప్రభుత్వమని, సంక్షేమ శాఖ మంత్రిగా గురుకులాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు- పేర్కొన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల ఎంఎల్‌ఎ డాక్టర్ సంజయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు గాజెంగి నందయ్య, ఒరుగల శ్రీనివాస్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో బయటకు రావద్దు

**హైదరాబాద్,ఆగస్ట్13(చురకలు):** భారీ వర్షాలు కురుస్తాయంటూ వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అవసరమైతే తప్ప.. బయటకు రావద్దని హైదరాబాద్ నగర ప్రజలకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. బుధవారం సాయంత్రం నుంచి శుక్రవారం ఉదయం వరకు భారీ వర్షాలు కురవనున్నాయంటూ వాతావరణ శాఖ తెలిపిందని.. దీంతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఆయన సూచించారు. బుధవారం హైదరాబాద్‌లో రంగనాథ్ మాట్లాడుతూ.. ఎంతటి విపత్తు ఎదురైనా.. వాటిని ఎదుర్కొనేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. జీహెచ్‌ఎంసీ, ట్రాఫిక్, జలమండలి, విద్యుత్ అధికారుల సమన్వయం తో పని చేస్తున్నామని ఆయన వివరించారు. అలాగే లోతట్టు- ప్రాంతాల్లో భారీగా వరద నీరు వస్తే.. ప్రజలను రక్షించేందుకు బోట్స్‌తో సహా అన్నింటిని సిద్ధం చేశామని చెప్పారు. అయితే రాత్రి సమయంలో వర్షపాతం అధికంగా నమోదయ్యే అవకాశాలు ఉండడంతో.. రాత్రి నుంచి హైడ్రా బృందాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. నాలాల కబ్జాల కారణంగానే రహదారులపైకి భారీగా వరద నీరు వస్తుందని ఆయన తెలిపారు. ఇక ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో దాదాపు 400కి పైగా వాటర్ లాగింగ్ పాయింట్స్ ఉన్నాయన్నారు. అలాగే మేజర్ వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ఇప్పటికే సిబ్బంది ఉన్నారన్నారు. ఒక వేళ భారీ వర్షాలు కురిస్తే.. సహాయక చర్యల్లో పాల్గొనాలని యువతకి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు.

## కాళేశ్వరం జలాశయాలు నింపండి

**సిద్దిపేట,ఆగస్ట్13(చురకలు):**నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి హరీశ్‌రావు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద ఉన్న జలాశయాలు నింపాలని అందులో విజ్ఞప్తి చేశారు. మధ్య మానేరు, అన్నపూర్ణ, రంగనాయక్‌సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ, బస్వాపూర్ జలాశయాలను నింపాలని కోరారు. రైతుల కోసం ఆరో ప్యాకేజీ వద్ద ఉన్న మోటార్లు ఆన్ చేయాలన్నారు. జలాశయాల్లో నీరు నింపకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. వెంటనే కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లు నింపాలని లేఖలో పేర్కొన్నారు. రిజర్వాయర్‌లలో నీటిని సకాలంలో నింపకపోవడం వల్ల రైతులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పరిధిలోని రిజర్వాయర్లను వెంటనే నింపాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజ్-6 వద్ద మోటార్లను ఆన్ చేసి నీటి పంపింగ్ చేయాలని కోరారు. కేసీఆర్ హయాంలో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని గుర్తు చేశారు. ఉదయం నుంచి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేరని అగ్రికల్చర్ అధికారులపై సీరియస్ అయ్యారు. పదేళ్లలో లేని కొరత.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎరువుల కొరత ముమ్మాటికీ ఈ బీజేపీ , కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యమేనని విమర్శించారు. పదేళ్లలో కేసీఆర్ హయాంలో ఎరువుల ఇబ్బంది లేదని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపునకు నిదర్శనమని ఆక్షేపించారు హరీష్‌రావు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## మెయిన్ డ్రైనేజ్ పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**చురకలు ప్రతినిధి మెట్ పల్లి , ఆగస్ట్ , 13 :** మున్సిపాలిటీ పరిధిలో 12వ వార్డులో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించి ఈరోజు నుంచి భారీ వర్షాల ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన చేసినారు కమిషనర్ మాట్లాడుతూ 12వ వార్డులో మెయిన్ డ్రైనేజ్ పారిశుద్ధ్య పనులను పరిశీలించడం జరిగిందని ఈరోజు నుంచి భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిల్లలను బయటకు వెళ్లకుండా చూడాలని ఎక్కడైనా వర్షం నీరు ఆగి ఉన్నచో మున్సిపల్ కార్యాలయానికి గాని, సంబంధిత వార్డు జవాన్ గాని తెలియజేయాలని మా సిబ్బంది వచ్చి వర్షపు నీరు క్లియర్ చేస్తారని తెలిపినారు. ప్రజలు రోడ్డుపై నుంచి వెళ్లేటప్పుడు నాళాలను, మాన్యువల్స్ గుర్తించి చూసుకొని వెళ్లాలని తెలిపినారు.ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ మోహన్,శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన మంత్రివర్యులు కాంగ్రెస్ నాయకులు




**చురకలు ప్రతి నిధి మెట్ పల్లి ఆగస్ట్ 13 :** జగిత్యాల లో జరిగిన మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సోదరుడి కూతురు వివాహానికి హాజరైన మంత్రివర్యు లు దుద్ధిల్లా శ్రీధర్ బాబు ,అడ్లూరి లక్ష్మన్ కుమార్, టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు, స్టేట్ కాంగ్రెస్ కిసాన్ సెల్ జెనరల్ సెక్రెటరీ వాకిటీ సత్యం రెడ్డి తదితరులు

## మంత్రి శ్రీధర్ బాబుని కలిసిన ముత్యంపేట ఫ్యాక్టరీ చెరుకు రైతులు



**చురకలు ప్రతినిధి మెట్ పల్లి , ఆగస్ట్ 13 :** ఈరోజు జగిత్యాల పట్టణం లో టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు నేతృత్వంలో ఐటీ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని కలిసిన ముత్యంపేట ఫ్యాక్టరీ చెరుకు రైతులు మంత్రి శ్రీధర్ బాబు కి ట్రాన్స్పోర్ట్ సమస్యలపై వినతి పత్రం అందజేశారు.అనంతరం శ్రీధర్ బాబు స్పందించి కలెక్టర్ కి ఆదేశాలు జారీ చేశారు , దీని పైన ఎంక్వయిరీ చేసి రిపోర్టు ఇవ్వాల్సిందిగా మంత్రి చెప్పడం జరిగింది .ఈ సందర్భంగా చెరుకు రైతులు మంత్రులు శ్రీధర్ బాబు కి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, చెరుకు రైతులు బద్దం సోమరెడ్డి, పుంద్ర శ్రీనివాస్ రెడ్డి,లిబరెడ్డి,ఇట్టేడి నారాయణ రెడ్డి,జీవన్,లక్ష్మ రెడ్డి, ముత్యంపేట ఫ్యాక్టరీ పరిధిలోనీ అని జోన్ల రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీల పథకాలు నెరవేరుస్తుందని పేదలకు లబ్ధి చేకూర్చే పథకాలు

### మాజీ ఎంపీ మధుయాస్కి నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు




**చురకలు ప్రతినిధిమెట్ పల్లి, ఆగస్ట్ 13 :** కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎంపీ మధు ఎస్కి పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవతి రెడ్డి అధ్యక్షతన 6 గ్యారంటీల పథకాలు నెరవేరుస్తుందని పేదలకు లబ్ధి చేకూర్చే పథకాలు చేపడుతుందని గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు దోపిడీ చేసిందని తెలంగాణను 100 సంవత్సరాల విధ్వంసం చేసిందని గతంలో నేను ఎంపీగా ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా జువ్వాడి రత్నాకర్ చేసిన అభివృద్ధి పనులే ఇప్పటి కనిపిస్తున్నాయని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని ఉద్దేశంతో కుల గణన చేపట్టిందని దీనిని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిందని రాష్ట్రపతి వద్ద ఫైలు ఉందని దీనిని మన రాష్ట్ర ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవాలని అప్పుడే కేంద్రంలో బిల్లు అమలు అవుతుందని అప్పుడు బడుగు బలహీన ప్రజలకు ఉద్యోగులలో లబ్ధి చేకూరుస్తుందని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ముస్లింలకు బీసీల్లో కల్పద్దని కొర్రి చేస్తుందని దీనిని ప్రజలు నమ్మవద్దని అన్నారు తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం ధనికులయ్యారని పేదలు బీదవారు అయ్యారని కోరుట్ల నియోజకవర్గ ఇన్ని సంవత్సరాలుగా కల్వకుంట్ల వారి ఆస్తులు గెలవకు ముందు ఎంత ఉండే ఇప్పుడు ఎంత ఉందో ప్రజలు గ్రహించాలని అన్నారు

## ఓటు చోరీపై సుప్రీంకోర్టు సుమోటోగా కేసు నమోదు చేయాలి

### కాంగ్రెస్ సీనియర్ నేత బెజ్జారపు శ్రీనివాస్



**చురుకలు ప్రతినిధి మెట్ పల్లి , ఆగస్ట్ 13 :** రాహుల్ గాంధీ ప్రదర్శించిన "ఓటు చోరీ"పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ దేశ ప్రజాస్వామ్యానికి ఒక గంభీర హెచ్చరిక అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు తక్షణమే సుమోటోగా కేసు నమోదు చేసి దోషులను శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ మొన్న ప్రజాసమక్షం చేసిన ప్రజెంటేషన్‌లో, గత ఎన్నికల్లో చోటుచేసుకున్న ఓటు మోసాలు, నకిలీ ఓటర్ల నమోదు, ఎన్నికల ప్రక్రియలో జరిగిన అవకతవకలపై వివరణాత్మక సాక్ష్యాలు ఉన్నాయని బెజ్జారపు శ్రీనివాస్ తెలిపారు. "ఇది కేవలం ఒక రాజకీయ ఆరోపణ కాదు, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిగిన నేరానికి సంబంధించిన సాక్ష్యం" అని ఆయన అన్నారు.ఎన్నికల ప్రక్రియపై నమ్మకం కోల్పోతే ప్రజాస్వామ్యం కూలిపోతుందని హెచ్చరిస్తూ, సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్‌లు కలసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అన్ని రాజకీయ పార్టీలు, పౌర సమాజం, మీడియా కలిసి పని చేయాలని శ్రీనివాస్ కోరారు.

## నవవధువరులను ఆశీర్వదించిన మంత్రులు





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 13:** మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి సోదరుడు టి.దేవేందర్ రెడ్డి జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు టి.విజయలక్ష్మి దంపతుల కుమార్తె డా. వినూత్నరెడ్డి అనుకేత్ రెడ్డిల వివాహం బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో జరిగింది. ఈ వివాహానికి రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తదితరులు హాజరై నవవధువరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జడ్పి చైర్పర్సన్లు తుల ఉమ, దావ వసంత, వివిధ పార్టీల నాయకులు, అధికారులు నవవధువరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు.

## అవెన్యూ ప్లాంటేషన్‌లను పరిశీలించిన ఎంపీడీఓ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (13):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని అమ్మక్కపేట్ ,ఇబ్రహీంపట్నం గ్రామలలోని అవెన్యూ ప్లాంటేషన్ లను ఇబ్రహింపట్నం ఎంపిడిఓ సలిం బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మెక్కల ను ఎప్పటికప్పుడు పరిశిలించి పిచ్చి మెక్కలు ఉంటే శుభ్రం చేసుకోవలన్నారు.ఫీల్డ్ అసిస్టెంట్లకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో అయా గ్రామల పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నది తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (13):** గోదావరి నది తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం ఎంపిడిఓ మహమ్మద్ సలిం అన్నారు. బుధవారం మండలం లోని కోమటికోండాపుర్,ఎర్దండి గ్రామలలోని గోదవరి నది పరివాహక ప్రాంతలను,గోదవరి నది తిరం ను సిబ్బంది తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ రానున్న రెండు రోజులలో భారీ వర్షాలు కురుస్తున్నా కారణం గా ఎప్పటికప్పుడు గ్రామాన్ని,గోదవరి నదిని పర్యవేక్షిస్తూ తగు చర్యలు తీసుకోవాలని సిబ్బంది ని సుచించారు. పంచాయతీ కార్యదర్శులు, కారోబర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరి కోసం అందరు... అందరి కోసం ఒక్కరు...!

## మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు



**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 13:** మనమంతా ఐక్యంగా ఉండి సమస్యలు ఎదురైనప్పుడు ఒక్కరి కోసం అందరు... అందరి కోసం ఒక్కరుగా కలిసికట్టుగా ముందుకు సాగాలని మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమం పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ హాజరై 2025 -27 సంవత్సర నూతన అధ్యక్షులుగా భోగ రాజేశం, ఉపాధ్యక్షుడిగా దాసరి గంగాధర్,ప్రధాన కార్యదర్శిగా కడకుంట్ల నరేష్,కోశాధికారిగా ఆడెపు నర్సయ్య లచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత సంవత్సరం చేపట్టిన సేవా కార్యక్రమాలను అభినందించారు. సంఘ సభ్యులను సమన్వయం చేసుకునేందుకు సంఘంలో చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని సభ్యులకు సమాచారం అందిస్తూ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా తెలపాలని సూచించారు. మనందరం ఐక్యంగా ఉంటే భవిష్యత్తులో సంఘ అభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు పొందేందుకు తోడ్పడుతుందన్నారు. సంఘం ఎన్నికలు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం కోసం మాత్రమేనని తదనంతరం అందరం కలిసికట్టుగా ఐక్యంగా ఉండి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. విద్యార్థులకు విద్య పట్ల ప్రోత్సాహం, విద్య ఉపకరణాల కల్పన, ఆరోగ్యం, నిరుపేదలకు ప్రోత్సాహం లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం నూతన అధ్యక్షులు భోగ రాజేశం మాట్లాడుతూ సంఘ సభ్యులు సహకారంతో పద్మశాలి సేవా సంఘ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం,హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్,రాష్ట్ర కార్యదర్శి జక్కుల చంద్రశేఖర్,మాజీ కార్యదర్శి మామిడాల లక్ష్మీనారాయణ మాజీ ఉపాధ్యక్షులు శ్రీరాముల సత్యనారాయణ, మాజీ ప్రధాన కార్యదర్శి కోశాధికారి సిరిపురం రఘు,ఫోపా అధ్యక్షులు ఎలిగేటి రాజ్ కిషోర్,పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్, ఉపాధ్యక్షులు సింగని సతీష్,ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్,కోశాధికారి బొమ్మ కంటి నవీన్,సంయుక్త కార్యదర్శి అనుమండ్ల తేజ, పోప సభ్యులు దాసరి రామస్వామి, గాజంగి రాజేశం, సింగని రాందాస్,సామల్ల గంగాధర్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, ఆగస్టు 13:** ఇబ్రహీంపట్నం మండలంలోని రాజేశ్వర్రావుపేట గ్రామ శివారులో గల కెనాల్లో బుధవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ తెలిపారు. మృతదేహంపై నీలి రంగు షర్టు, నీలం రంగు కాటర్ జీన్స్ ఉందని, మృతదేహాన్ని ఎవరైనా గుర్తు పడితే ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో సంప్రదించాలన్నారు.

## నూతన సంఘాల ఏర్పాటుకు శిక్షణ



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఆగస్టు 13 :** గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్రీసాయి మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారం సామాజిక చేకూర్పు, నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటు, విభిన్న ప్రతిభావంతుల సంఘాలు, వయోవృద్ధుల సంఘాలు, కిషోర బాలికల సంఘాల ఏర్పాటుకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగాఏపిఎం విమోచన మాట్లాడుతూ అర్హులైన వారిని నూతన మహిళసంఘాల ఏర్పాటులో భాగస్వామ్యం చేయాలని, ఆగస్టు 15 నుండి 30 వరకు నూతన సంఘాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు శ్రీనివాస్, గంగాధర్, మహేష్, మల్లేశం, మండల సమాఖ్య అధ్యక్షురాలు మార్కం వజ్ర, కార్యదర్శి కొత్త మమత, కోశాధికారి కనపర్తి సారిక, సభ్యులు పాల్గొన్నారు.

## పలు వివాహాలకు హాజరైన మాజీ మంత్రి



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 13:** బుగ్గారం మండలం వెల్గొండ గ్రామానికి చెందిన బత్తిని సుమన్ వివాహం బుధవారం ధర్మపురి పట్టణంలోని అమ్మ గార్డెన్ లో జరగగా, ధర్మపురి పట్టణానికి చెందిన రొట్టె శ్రీనివాస్ కూతురు యమునా వివాహాలకు మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి తహశీల్దార్‌గా శ్రీనివాస్



**చురకలు విలేకరి, ధర్మ పురి, ఆగస్టు 13:** ధర్మపురి మండలం నూతన తహశీ ల్దార్ గా అరకొండ శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీక రించారు. జగిత్యాల రూరల్ తాసిల్దారుగా ఉన్న శ్రీనివాస్ ఇటీవల బదిలి పై ధర్మపురి వచ్చారు. ఉదయం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని ఉదయం దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ చైర్మన్ జక్కు రవీందర్ స్వామి వారి శేష వ... కప్పి సన్మానించారు. వేద పండితులు బొజ్జ రమేశ్ ఆశీర్వచనం అందజేశారు. ధర్మకర్తలు సాయి,అర్చకులు నర్సింహ మూర్తి, తదితరులున్నారు.

## ఆలయాల్లో డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్ తనిఖీలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 13:** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడం కోసం ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతోంది. ఈ క్రమంలో బుధవారం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో,కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో డాగ్ స్క్వాడ్ మరియు బాంబ్ డిస్పోజల్ టీమ్ సహకారంతో భద్రతా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో ఆలయ ప్రధాన ద్వారం , మండపాలు, భక్తుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, పార్కింగ్ స్థలాలు, వసతి గృహాలు మరియు పరిసర ప్రాంతాలను ఒక్కొక్కటిగా పరిశీలించారు. అనుమానాస్పద వస్తువులు, ప్యాకేజీలు, సంచులు లేదా భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై ప్రత్యక తనికి నిర్వహించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమైన ఆలయాలు, పుణ్యక్షేత్రాలు, పండుగలు మరియు ప్రత్యేక రోజుల్లో భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టం చేయడం జరుగుతుందన్నారు. ప్రజల సహకారంతోనే భద్రతా చర్యలు సమర్థవంతంగా కొనసాగుతాయన్నారు. ఎవరైనా అనుమానాస్పద వస్తువులు, వాహనాలు లేదా వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా 100 నంబర్ కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్‌తో పాటు, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 13:** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా కార్గిల్ చౌరస్తా వద్ద ప్రజలు, యువతను భారీగా సమీకరించి మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ యువత ముఖ్యంగా విద్యార్థులు మాదక ద్రవ్యాలు, గంజాయి, ధూమపాన పదార్థాల వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఇవి జీవితాన్ని నాశనం చేస్తాయని, తల్లిదండ్రుల కష్టం వృథా అవుతుందని హెచ్చరించారు. ఉన్నత విద్య సాధించి మంచి ఉద్యోగాలు పొందడం లేదా వ్యాపారాలలో రాణించడం ద్వారా భవిష్యత్తు సుసంపన్నం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మన సమాజంలో ఉండే పిల్లలకు డ్రగ్స్, ధూమపాన దుష్ప్రభావాలపై అవగాహన కల్పించి, మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. గంజాయి, ధూమపాన అలవాట్లు ఆలోచన శక్తిని దెబ్బతీసి గొడవలకు దారితీస్తాయని, సమాజంలో కలిసిమెలిసి మతసామరస్యాన్ని కాపాడుతూ దేశ భవిష్యత్తు పౌరులుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి.



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 13:** రాబోవు మూడు రోజుల్లో వాతావరణ శాఖ వర్ష సూచన చేసిన సందర్భంగా మండలంలోని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ధర్మపురి తహశీల్దార్ అరుకొండ శ్రీనివాస్ సూచించారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్ష సూచనతో ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని, అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. వరదలు రాకుండా లోతట్టు ప్రాంతాల ప్రజల ను అప్రమత్తం చేసి గోదావరి తీర ప్రాంతం ప్రజల అప్రమత్తం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ పత్తి రవీందర్,మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాస్,ఎస్ఐ, పులిచెర్ల ఉదయ్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ గుమ్ముల సుమన్,మున్సిపల్ మేనేజర్ బాలే గంగాధర్,ఏపిఓ సృజన్, వైద్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా కళాశాల మైదానంలోకి వాహనాలు రావద్దు

**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 13:** ధర్మపురి పాఠశాల, కళాశాల మైదానంలోకి అనుమతులు లేకుండా వాహనాలు రావద్దని ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం నర్సింహారెడ్డి హెచ్చరించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని కళాశాల మైదానంలో విద్యార్థులు, చిన్న పిల్లలు ఆడుకుంటారని, వాహనాలతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ఈ ప్రాంగణంలో కార్లు, బైక్ లు నేర్చుకోవడం, కోసం ప్రమాదకరంగా నడపడం నిషేధించినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్,లేదా ప్రధానోపాధ్యాయుల అనుమతి తీసుకోవాలని, అనుమతి లేకుండా ఎవరి వాహనము లోపలికి వెళ్ళకూడదన్నారు. ప్రైవేట్ వాహనాలేవీ లోపల పార్క్ చేయకూడదని,ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎటువంటి పంచాయితీలు ఈ ప్రాంగణంలో నిర్వహించరాదని రాత్రుళ్ళు ఎవరైనా అనుమానాస్పద స్థితిలో గ్రౌండ్ లో కనబడితే అవాంఛనీయ పనులు చేసినట్లైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, పట్టణ ప్రజలు గమనించాలని కోరారు.

# సమిష్టి కృషితో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

## ఆర్జీ-3 జి.యం సుధాకర్ రావు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 13 :** నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడం లో భాగంగా సంబంధిత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో,భద్రతతో విధులు నిర్వహించాలని సింగరేణి సంస్థ రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా బుధవారం రామగుండం-3 ఏరియా లోని ఓసిపి-2 ఉపరితల గనిలో నిర్వహించిన కార్యక్రమాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడంతోపాటు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో అందరం భద్రతతో విధులు నిర్వహిస్తూ, ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాలు అధిగమించ డానికి, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశం లో భాగం గా సింగరేణి సాధిస్తున్న టువంటి ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాల ను అధిగమించడానికి చేపినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు.ఇట్టి అవగాహన సమావేశాలను మూడు బదిలీ(షిఫ్ట్) లలో గల ఉద్యోగులకు తెలియజేయడం జరుగుతుంది. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్ బాబు, ఎస్వోటుజియం యం.రామ్మోహన్, ఐఈ డిజియం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, ఫైనాన్స్ ఆఫీసర్ విక్రమ్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సంబరాలు

## -బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుదొమ్మాటి నర్సయ్య




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట,ఆగస్టు 13 :** మండలంలోని నారాయణపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారులు బుధవారం సంబరాలు జరిపారు ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు గ్రామంలో 38 మంజూరు కాగా 32 ఇండ్లు రెంటల్ లెవెల్ స్లాబ్ లెవల్కు రాగా కొంతమంది లబ్దిదారులు కొత్త ఇండ్లకు మంచి రోజుగా భావించి కడపలను అమర్చారు ఎంతో సంతోషంతో లబ్దిదారులు సంబరాలు జరుపుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ మాజీ ఉప సర్పంచ్ మహేందర్ నాయకులు నల్ల పరుశురాములు దొమ్మాటి రాజు డాక్టర్ శ్రీధర్ అవధూత మహేష్ దామోదర్ కిషన్ ఎల్లారెడ్డి మహిళలు పాల్గొన్నారు.

# ఆన్లైన్ మోసాలకు గురికావద్దు : షీ టీం ఎస్సై లావణ్య



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 13 :** ప్రజలు ఆన్లైన్ మోసాలకు గురికావద్దు అని లావణ్య అన్నారు. బుధవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు గోదావరిఖని, పవర్ హౌస్ కాలనీ లోని స్పెక్ట్రా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జి లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్,ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని, మరియు వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాల్లో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు మౌనిక,స్నేహలత సురేష్ మరియు , ప్రిన్సిపాల్ సాయిలీల మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో యూరియా బస్తాలు



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ ఆగస్టు 13 :** కమాన్ పూర్ వ్యవసాయ సహకార సంఘం గోదాంలో 450 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నట్లు బుధవారం సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు తెలిపారు. కావలసిన రైతులు పట్టాదారు పాస్బుక్ మరియు ఆధార్ కార్డు వెంట తీసుకువచ్చి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందించడం జరుగుతుందని ఇప్పటివరకు ఎటువంటి యూరియా కొరత కమాన్ పూర్ సహకార సంఘంలో లేదని పేర్కొన్నారు. నిత్యం యూరియా లారీలు రావడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు ఎటువంటి ఆందోళన చెల్లకుండా తమకు అవసరం ఉన్నంత యూరియా మాత్రమే తీసుకోవాలని అన్నారు.

### మంత్రి శ్రీధర్ బాబు' సహ'కారంతో

# రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం

## -సింగల్ విండో చైర్మన్ భాస్కరరావు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 13 :** కమాన్ పూర్ వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని గత కాంగ్రెస్ ప్రభుత్వ ప్రారంభం నుండి మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయడం జరిగిందని వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ ఇనగంటి భాస్కరరావు అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రం లోని నూతన వ్యవసాయ సహకార కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి గత ఐదు సంవత్సరాల కాలంగా రైతులకు చేసిన వివరాలను వెల్లడించారు. 560 మంది రైతులకు మూడు కోట్ల 80 లక్షల క్రాప్ లోన్లు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. పదమంది రైతులకు రెండు కోట్ల 58 లక్షల దీర్ఘకాలిక రుణాలు అందజే యడం జరిగిందని భాస్కర్ రావు స్పష్టం చేశారు. రైతులకు నష్టం వాటిల్లకుండా 20 వేల క్వింటాళ్ల వరి ధాన్యం కొను గోలు చేసి వారికి బోనస్ ఇవ్వడం జరి గిందని అన్నారు.868 మంది రైతుల కు ఏడు కోట్ల 85 లక్షల స్వల్పకాలిక రుణాలు అందజేయడం జరిగిందని స్పష్టం చేశారు. సన్న వడ్లకు ఐదు కోట్ల 90 లక్షల రూపాయలు బోనస్ అందించామని వివరించారు.738 మంది రైతులకు నాలుగు కోట్ల 86 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని భాస్కర రావు తెలియజేశారు.ఈ వానకాలం సీజన్లో ఎలాంటి యూరియా కొరత లేకుండా రైతులకు 225 మెట్రిక్ టన్నుల 5000 యూరియా బస్తాలు రైతులకు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యదర్శి తిమ్మరాజు సంతోష్ కుమార్, సింగల్ విలో వైస్ చైర్మన్ తిరుపతి, డైరెక్టర్ శ్రీ మూర్తి, సిబ్బంది రవీందర్, రేగుల కుమార్, బోనాల పవన్ పాల్గొన్నారు.

# ముందస్తు శ్రీకృష్ణాష్టమి సంబరాలు




**చురకలు ప్రతినిధి కమాన్పూర్ (పాలకుర్తి) ఆగస్టు 13 :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి, మండలం గన్ శ్యామ్ దాస్ నగర్ గ్రామపంచాయితీ పరిధిలోని ప్రముఖ పాఠశాల అయిన "యూని వర్సల్ ఐ.ఐ.టి- నీట్ ఫౌండేషన్ హైస్కూల్లో వైభవంగా ముందస్తు "శ్రీకృష్ణాష్టమి" వేడుకలు ముందస్తు జరిగాయి బుధవారం రోజున యూనివర్సల్ పాఠశాలలో పండుగ సంబరాలు జరపడమైనది.ఈ కార్యక్ర మంతో భాగంగా చినారులు గోపికలు, యశోదా, రాధాకృష్ణుల వేష ధారణలో వచ్చారు. అనేక రకాల కృష్ణుని పాటలు, రాధాకృష్ణుల సాంస్కృతిక నృత్యాలతో, నాటకాలతో అందరినీ అలరించారు. విద్యార్థులు తమ తమ ఉపన్యాసాలలో పండుగ ప్రాముఖ్యతను, విలువ లను వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గౌరవనీయులు మహ మద్ ఇస్మాయిల్ మరియు ప్రధానోపా ధ్యాయులు సయ్యద్ అఫ్జల్ మాట్లా డుతూ ప్రతీ సంవత్సరం జరుపుకునే పండుగలదు ప్రాముఖ్యతను, రామాయణ,మహా భారతాలలోని అమూల్యమైన సత్ప్రవర్తనను సరించీ కుల,మత బేదాలు లేకుండా అందర మూ భారతీయులం అనీ,ఈ భావన విద్యార్థుల్లో దేశభక్తిని తోడ్పడే ప్రేరణ కలుగు తుందనీ వారి విలువైన సందేశాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థినీ విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్ర మంలో పాల్గొన్నారు.గోపికల కడవల లోని వెన్నను శ్రీకృష్ణులు దొంగిలించి తినే విధానం, ప్యాషన్ తల్లిదండ్రులను ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి.



# మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 13 :** మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సింగల్ విండో డైరెక్టర్ తొగరి తిరుపతి అలాగే కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి మండల ప్రధాన కార్యదర్శి అర్కాల సతీష్ అన్నారు. ఈ మేరకు కన్నాల రైల్వే గేట్ వద్ద నిత్యం ప్రజలకు ఇబ్బందికరంగా మారడంతో శ్రీధర్ బాబు చొరవతో పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఫ్లై ఓవర్ కొరకు 86కోట్ల రూపాయలు మంజూరయ్యాయి . దీంతో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు,ఎంపీ గడ్డం వంశీ కృష్ణ,రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ చిత్రపటాలకు పాలభిషేకం కన్నాల గేటు వద్ద సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తొగరి తిరుపతి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్ర నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసేది శ్రీధర్ బాబు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల సతీష్ పాలకుర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లాల్ సింగ్ గ్రామ కన్నాల గ్రామ మాజీ సర్పంచ్ రాజ్ కుమార్ మాల మహానాడు పాలకుర్తి మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలువ తిరుపతి గ్రామ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ బాల్య నాయక్ అఫ్జల్ తిరుమల హరీ శ్రీనివాస్ అయ్య అయ్యగారు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా తపాలా ప్రమాద బీమా




**చురకలు విలేఖరి వీణవంక ఆగస్ట్ 13 :** వీణవంక మండల పరిధిలోని చల్లూరు గ్రామానికి చెందిన తాంద్ర శ్రీహస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతను చల్లూరు పోస్ట్ ఆఫీస్ లో బజాజ్ గాగ్ ప్రమాద భీమా తీసుకోవడం (సం.. రూ 557) తీసుకోవడంతో బీమా కింద అతని కుటుంబానికి 10 లక్షలు మంజూరు కావడం జరిగింది. దీనికి సంబంధించిన చెక్కులను బుధవారం మృతుల కుటుంబ సభ్యులకు తపాలా సిబ్బంది చల్లూరు గ్రామంలో అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఈనెల 31 తారీకు వరకు ప్రత్యేక శిబిరాల ద్వారా ప్రతి పోస్ట్ ఆఫీస్ లో ఈ బీమా చూసుకోవచ్చని జమ్మికుంట పోస్టల్ ఇన్స్పెక్టర్ మోహన్ తెలిపారు. పోస్ట్ ఆఫీస్ లో ఉన్న ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పోస్టల్ బ్యాంక్ మేనేజర్ తొర్తి రాజేష్ మాట్లాడుతూ.. ప్రతి కుటుంబంలోని అర్హత కలిగిన(18 నుండి 65 సంవత్సరాల మధ్య) ప్రతి ఒక్కరూ బీమా చేసుకోవాలని మరణించిన కుటుంబానికి ఆసరాగా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జ్యోతి రమేష్, బీపీయం నికిత, పోస్టల్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ హామీ విస్మరిస్తే పోరాటమే

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 13 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు పోరాటం ఆపేది లేదంటూ పి ఆర్ టీ యూ టీ ఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు గండు కృష్ణమూర్తి అన్నారు. 35, 40 సంవత్సరాలు సేవచేసి పదవి విరమణ పొందిన సీపీఎస్ ఉద్యోగి ఆసరా పెన్షన్ కంటే తక్కువ పెన్షన్ పొందబోతున్నాడని,కాంట్రిబ్యూటరీ పెన్షన్ ను రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేస్తామని మేనిఫెస్టో లో పెట్టి అధికారంలోకి రాగానే తాత్సారం చేస్తూ ఉద్యోగుల అత్మాభిమానం దెబ్బతీస్తే సహించేది లేదని అయన అన్నారు. పీఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ రూపొందించిన సిపిఎస్ వ్యతిరేక మహాధర్నా గోడ ప్రతి బుధవారం జిల్లా కేంద్రంలోని పాత మండల రిసోర్స్ సెంటర్ ఆవరణలో జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ తో కలిసి ఆవిష్కరించారు. సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినం సందర్భంగా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఇందిరపార్క్ వద్ద



మహాధర్నాకు పెద్దపల్లి జిల్లా నుండి పెద్దసంఖ్యలో సిపిఎస్ ఉద్యోగులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మెతుకు తిరుపతి, రాములు, శ్రీరాముల రాజయ్య, దొమ్మటి రాజేందర్, వేగోలపు సత్యనారాయణ, నీలం నరేందర్, శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, రాజమౌళి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై ముువ్వన్నెల జెండాను ఎగురవేద్దాం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 13 :** కమాన్ పూర్ మండలంలోని ప్రతి ఇంటి పై మువ్వన్నెల జెండా ప్రతి ఒక్కరూ ఎగర వెయ్యాలని భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కొయ్యడ సతీష్ పిలుపునిచ్చారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు హర్ గర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా కమాన్ పూర్ మండల కేంద్రంలోని షాపింగ్ కాంప్లెక్స్ లో జాతీయ జెండాలను కమాన్ పూర్ బిజెపి శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. జాతీయ భావాన్ని ఐకమత్యానికి ప్రతి కదా ఆపరేషన్ సింధూర్ సైనికుల విజయానికి ప్రతీకగా, ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కొయ్యడ సతీష్, సీనియర్ నాయకులు మచ్చగిరిరాము,మట్ట శంకర్, దండే లక్ష్మీనారాయణ జంగపల్లి అజయ్, మల్లారపు అరుణ్ కుమార్, పెద్దపల్లి శ్యామ్ పంతకాని విశ్వతేజ,కొమ్ము శ్రీనివాస్, మోర ప్రశాంత్, మండల సంతోష్,జంగ పెల్లి అభి,జంగపల్లి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకం ఆవశ్యకతపై వ్యాసరచన పోటీలు



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్ట్ 13 :** వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "ఏక్ పెడ్ మా కె నామ్" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మొక్కల పెంపకం ఆవశ్యకత పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి, యూత్ ఉపాధ్యక్షులు ఈదునూరి అజయ్, విద్యార్థులు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# అవయవ దానం - మానవత్వానికి చిరస్థాయి బహుమతి

### -లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 13 :** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో అవయవదాన దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మేకల మారుతి యాదవ్ మరియు క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి అవయవ దాన అంగీకార పత్రాన్ని సదాశయ ఫౌండేషన్ సెంటినరీకాలనీ ఇంచార్జ్ నూక రమేష్ కు అందజేయడం జరిగింది అనంతరం మాట్లాడుతూ మన జీవితంలో ఆరోగ్యం అన్నది అమూల్యం. కానీ కొంతమంది వ్యక్తులు అనారోగ్యం, ప్రమాదాలు, లేదా జన్మతః సమస్యల వలన తమ శరీరంలోని కొన్ని అవయవాలను కోల్పోతారు. అలాంటి వారికి అవయవ మార్పిడి ఒక కొత్త జీవితాన్ని ఇచ్చే అవకాశం ఉంటుంది. కానీ, ఈ మార్పిడి కోసం దాతల అవసరం ఉంటుంది. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటికే 8 మంది నుండి కండ్లు సేకరించి 16మంది అంధులకు చూపును అందించడం




జరిగింది. వారి కుటుంబసభ్యులకు ధన్యవాదములు తెలియజేస్తున్నాము. మనం మరణానంతరం మన అవయవాలను దానం చేస్తే, మనం ఒకరి జీవితాన్ని కాపాడినట్లే కాకుండా, వారి కుటుంబానికి కూడా కొత్త ఆశను ఇస్తాం. అవయవ దానం అనేది మానవత్వానికి ఉన్న గొప్ప బహుమతి. ఒక మనిషి మరణించిన తరువాత కూడా గుండె, కాలేయం, కిడ్నీలు, కంటి కార్నియా, ఊపిరితిత్తులు వంటి అవయవాలను దానం చేసి, పలువురికి కొత్త జీవం అందించవచ్చు. కానీమన దేశంలో అవగాహన లోపం, అపోహలు, మరియు భయాల వల్ల అవయవ దానం శాతం తక్కువగా ఉంది. కాబట్టి మనం కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజంలో అవగాహన పెంచి, ఈ పుణ్యకార్యంలో అందరినీ చేర్చాలి. మనము దానం చేయగలిగేది కేవలం అవయవాలు మాత్రమే కాదు మన ప్రేమ, మన కరుణ, మన మానవత్వం. కానీ, అవయవ దానం ద్వారా మనం భౌతికంగా కూడా ఎవరికో కొత్త జీవం ఇస్తాం. చివరిగా, మనమంతా "మరణానంతరం అవయవదాతలుగా నమోదు కావడం" ద్వారా ఈ ప్రపంచానికి మనం ఉన్నప్పుడు మాత్రమే కాదు, లేని తర్వాత కూడా ఉపయోగపడుదాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ మారుతి యాదవ్,పాస్ట్ ప్రెసిడెంట్ మొల్మూరి శ్రీనివాస్,డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్, సదాశయ ఫౌండేషన్ కొండ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన



చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 13 : ధర్మపురి పట్టణంలోని స్థానిక మాతృ శ్రీ ఏసీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ధర్మపురి పట్టణానికి చెందిన న్యాయవాది కస్తూరి శరత్ కుమార్ పది సంవత్సరాల క్రితం ధర్మపురి బ్లడ్ బ్యాంక్ అనే పేరుతో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఈ గ్రూప్ ద్వారా బండారి అనిల్, కస్తూరి శరత్, వారి మిత్రులు ధర్మపురి యువకులు వివిధ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న బాధితులకు సరైన సమయంలో రక్తదానం చేసి ప్రాణాలు కాపాడారు. గ్రూప్ ఏర్పాటు చేసి 10సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా బండారి అనిల్, కస్తూరి శరత్ కుమార్, వాట్సప్ గ్రూప్ టీమ్ అధ్వర్యంలో పట్టణంలోని స్థానిక మాతృశ్రీ ఏసీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సుమారు 32 మంది యువకులు రక్తదానం చేసారు. దాతలు ఇచ్చిన రక్తాన్ని జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకుకు అందించారు. నూతన దోనార్లకి జ్యోతి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో రక్త నమూనా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ పిల్లల వైద్యులు డా. ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయాలి అంటే ఆరోగ్యవ%శీ%తంగా ఉండాలి అని ఆరోగ్యవంతమైన పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి అని జంక్ ఫుడ్ లకి దూరంగా ఉండాలని ఆరోగ్యంగా ఉన్నప్పుడే మీరు మానసికంగా దృఢంగా ఉండి అనుకున్న లక్ష్యాలు సాధించగలుగుతారు అని అన్నారు. అదేవిధంగా ఆల్కహాల్. గంజాయి డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు దూరంగా ఉండాలి అని వాటి బారినపడి భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అని ఉన్నత చదువులు చదువుకొని తల్లితండ్రులకి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టాలన్నారు,ఈ కార్యక్రమంలో డా, ఇందారపు రామకృష్ణ ,డా మామిడి వినయ్,ఉపాధ్యాయులు గొల్లపల్లి గణేష్, చల్ల శ్రీనివాస్, గరిగె శ్రీనివాస్, వేముల గోపికృష్ణ. శ్రీనివాస్,సాయి, ల్యాబ్ టెక్నీషియన్ తిరుపతి మరియు కేరళ ఇంగ్లీష్ మీడియం, ఆంగ్లోవేదిక్,ఏస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వినియోగాన్ని నిరోధించాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఆగస్టు 13:** మాదక ద్రవ్యాల వినియోగాన్ని నిరోధించాలని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య యువతకు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వంతో పాటు కళాశాల విద్యా కమీషనర్ (సీసీఈ) ఏ. దేవసేన, జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ డిఎస్ఆర్ రాజేంద్ర సింగ్ లు జారీ చేసిన ఉత్తర్వుల మేరకు జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గంజాయి, కొకాయిన్,హెరాయిన్ వంటి మాదక ద్రవ్యాలకు యువత బానిస అవుతుందని,దాన్ని నిరోధించడానికి ఆధునిక యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాలను నిరోధించడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని, అందుకు యువత సహకరించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య విజ్ఞప్తి చేశారు.కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ టి. దేవన్న మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా నష్టపోతున్నారని గుర్తు చేశారు.మాదక ద్రవ్యాలను ఉత్పత్తి చేయడం, సరఫరా చేయడం, వాటిని వినియోగించడం నేరమని, వాటి నివారణకు సహకరించాలని దేవన్న యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ కో- ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, లెక్చరర్లు అంజయ్య, దశరథం, శ్రీకాంత్, సత్యశోధన లతో పాటు బోధనేతర సిబ్బంది లక్ష్మీ నారాయణ,బాబు, లక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలను నిరోధించడంలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 13:** మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాటం కేవలం ఒక వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాక, సామాజిక కర్తవ్య%శీ%గా గుర్తిస్తూ, మాదకద్రవ్యాల రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం మేరకు జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియశీలా భాగస్వామి అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేశారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఓ శశికళా, డీసీఆర్బీ, ఎస్బి, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరిఫ్ అలీ ఖాన్, రఫిక్ ఖాన్, ఆర్ఐ లు కిరణ్ కుమార్, సైదులు మరియు ఇతర పోలీసు అధికారులు పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన చెరుకు రైతులు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఆగస్టు 13 :** జగిత్యాల పట్టణంలో టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు నేతృత్వంలో బుధవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ముత్యంపేట ఫ్యాక్టరీ చెరుకు రైతులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు ట్రాన్స్పోర్ట్ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీధర్ బాబు స్పందించి కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. దీనిపై ఎంక్వయిరీ చేసి రిపోర్టు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా చెరుకు రైతులు మంత్రులు శ్రీధర్ బాబు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి పాల్గొన్నారు.

## గణేశ నవదుర్గా మండలి కార్యవర్గం ప్రమాణస్వీకారం



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 13 :** కోరుట్ల పట్టణంలోని త్రిశక్తి మాత దేవాలయంలో గణేశ నవదుర్గా మండలి కార్యవర్గం ప్రమాణస్వీకారం చేశారు. ఎన్నికైన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి దగ్గుల నర్సయ్య ప్రమాణస్వీకారం చేయించారు.గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు.గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సభ్యులు సంఘ అభివృద్ధికి కృషి చేయాలని, అలాగే ఆలయ అభివృద్ధికి కృషి చేస్తూ, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ శాయశక్తులా కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారిగా అడువాల ప్రభాకర్, ఎన్నికల అధికారి దగ్గుల నర్సయ్య, సహాయ ఎన్నికల అధికారులు సంకు అశోక్, కటుకం గంగారాం, భోగ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 13:** ఈ నెల 13 నుంచి 16 వరకు వరుసగా నాలుగు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు, రైతులు విద్యుత్ పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని జగిత్యాల సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు లోడ్ మానిటరింగ్ చేస్తున్నామని , మెన్ , మెటీరియల్ సిద్ధంగా ఉంచుకున్నామని తెలిపారు. మొబైల్ ట్రాన్స్ఫార్మర్ వాహనాలను సిద్ధంగా ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఉద్యోగులకు షిఫ్ట్ విధానంలో 24 గంటల విధులు కేటాయించామని పేర్కొన్నారు. ఎటువంటి విద్యుత్ అంతరాయం ఏర్పడిన పునరుద్దరణ టీంలు సిద్ధంగా ఉన్నాయన్నారు. కంట్రోల్ రూములు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఫోన్ 8712486131, 8712486133 8712486325 నంబర్ లో సంప్రదించాలని పేర్కొన్నారు.

## ఉద్యోగుల అంకితభావానికి అభినందనలు



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 13:**రాఖీ పండుగ సందర్భంగా విధి నిర్వహణలో అంకితభావం కనబరచి అత్యధిక ఆదాయం సాధించిన కోరుట్ల డిపో ఉద్యోగులను ఎం.డి. సజ్జనార్, కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, కరీంనగర్ రీజినల్ మేనేజర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఉద్యోగికి స్వీట్ బాక్స్ పంపిణీ చేసి, ఇకముందు కూడా ఇదే విధంగా అంకితభావంతో పనిచేసి డిపోకు మరింత ఆదాయం తీసుకురావాలని డిపో మేనేజర్ మనోహర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ గంగారం, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సాగర్,డిపో సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

### -ఇండియాస్ 100 మోస్ట్ ఇన్ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ - 2025' జాబితాలో చోటు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 13:** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ తాజాగా ప్రకటించిన 'ఇండియాస్ 100 మోస్ట్ ఇన్ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ 2025' జాబితాలో ఆయనకు చోటు లభించింది. తమ సమర్థవంతమైన నాయకత్వం, నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహమిస్తూ భారత్ ను ఏఐ రంగంలో అగ్రగామిగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్న వ్యక్తులకు ఇందులో చోటు కల్పించారు. విధాన రూపకర్తల విభాగంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, పీయూష్ గోయల్, కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఇండియా ఏఐ మిషన్ సలహాదారు ఆకృత్ వైశ్, ఇండియా ఏఐ మిషన్ సీఈవో, ఎన్ఐసీ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్, ఎన్ పీసీఐ సీఈవో దిలీప్ అస్బే, నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్, నాస్కామ్ మాజీ అధ్యక్షులు దేబజాని ఘోష్ తదితర ప్రముఖులను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు.ఏఐ రంగంలో రోల్ మోడల్ గా తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ఏఐ రంగంలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ మారిందని, అందుకే ఆయనను ఈ జాబితాలో చేర్చినట్లు అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ నిర్వాహకులు ప్రకటించారు. 'బాధ్యతాయుతమైన ఏఐ అమలు కోసం సమగ్ర ఏఐ ఆధారిత తెలంగాణ స్ట్రాటజీ అండ్ రోడ్ మ్యాప్ ను రూపొందించడంలో కీలకంగా వ్యవహరించారు. గుడ్ గవర్నెన్స్, నూతన ఆవిష్కరణలు, సురక్షితమైన డేటా షేరింగ్‌ను ప్రోత్సహించేలా దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్ ను ప్రారంభించేందుకు చొరవ చూపారు' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును కొనియాడారు. 'గ్లోబల్ ఏఐ సమ్మిట్ నిర్వహణలోనూ మంత్రి శ్రీధర్ బాబు కీలకంగా వ్యవహరించారు. తెలంగాణలో ఏఐ ఎకో సిస్టమ్ ను మరింత బలోపేతం చేసేలా 2025%-%26లో 100 గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లను ప్రారంభించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. ఆర్ అండ్ డీ, నూతన ఆవిష్కరణలు, అత్యంత నైపుణ్యమున్న మానవ వనరులను తయారు చేయాలనే సంకల్పంతో ఏర్పాటు కానున్న ఏఐ యూనివర్సిటీ విషయంలోనూ కీలకంగా వ్యవహరిస్తున్నారు' అని ప్రశంసించారు. ఏఐ రంగంలో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమయ్యేలా మంత్రి శ్రీధర్ బాబుకు దక్కిన ఈ గుర్తింపు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సహంతోనే ఈ గుర్తింపు బీ మంత్రి శ్రీధర్ బాబు

ఇది నా ఒక్కడికి లభించిన గుర్తింపు కాదు. యావత్తు తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవం. సమ్మిళిత వృద్ధి, మెరుగైన జీవితాలను అందించేందుకు ఏఐని వినియోగించాలన్న మా ప్రభుత్వ సుదూర దృష్టికి ఈ గుర్తింపు నిదర్శనం. సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సాహంతోనే నాకు ఈ జాబితాలో చోటు దక్కింది. ఆయన నాయకత్వంలో తెలంగాణను ఏఐ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్ గా తీర్చిదిద్దేలా పకడ్బందీ కార్యాచరణతో ముందుకెళు_న్నాం. నూతన ఆవిష్కరణలకు సమానత్వాన్ని జోడించి, సాంకేతిక పురోగతి ఫలితాలు రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందేలా కృషి చేస్తున్నాం.

# ఘోర రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి



### దుర్మరణం -మరో వ్యక్తికి తీవ్రగాయాలు

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 13.** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం హరిత హొటల్ సమీపంలోని రాష్ట్ర రహదారిపై బుధవారం రాత్రి ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు గేదెను ఢీకొట్టడంతోపాటు ఎదురుగా వస్తున్న మరో బైక్ ను ఢీకొట్టడం తో బైక్ పై వెళుతున్న వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందగా మరోవ్యక్తికి తీవ్రగాయా లయ్యాయి.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసు వెంటనే తీవ్ర గాయాలైన వ్యక్తిని అంబులెన్సు లో ఆసుపత్రికి తరలించారు. మృతిచెందిన వ్యక్తి మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలం ఇటి క్యాల చెందినవాడని తెలిసింది. పూర్తివివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించిధర్యాప్తుచేస్తున్నారు.

### భారీ వర్షాల దృష్ట్యా

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 13 :**తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం కోరుట్ల మున్సిపల్ కమిషనర్ గుండా రవీందర్ గౌడ్ పట్టణంలోని పలువార్డులను పరిశీలించారు. వర్షాకాలం నేపథ్యంలో శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి, అందులో నివసిస్తున్న వారిని వెంటనే ఖాళీ చేయించారు.కమిషనర్ మాట్లాడుతూ ప్రమాదకర భవనాలను రిపేర్ చేసుకోవాలని లేదా కూల్చివేయాలని భవన యజమానులకు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజలను కోరారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం ఫోన్ నంబర్: 9100039255కి సంప్రదించాలని సూచించారు. పట్టణ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, మున్సిపాలిటీకి సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

### కొత్తగా నిర్మించిన ఎండపల్లి మండల ఎంపీడీవో కార్యాలయాన్నీ ప్రారంభించిన మంత్రి అడ్లూరి



నూతనంగా నిర్మించిన ఎండపల్లి మండల ఎంపీడీవో కార్యాలయాన్ని బుధవారం రోజున రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, “ప్రజల పాలనకు మరింత చేరువగా, పారదర్శకం గా సేవలు అందించేందుకు ఈ కొత్త కార్యాలయం ఉపయోగపడుతుందని. ప్రభుత్వ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

# భారత స్వాతంత్ర్య పోరాటంలో ముస్లింల పాత్ర






### మౌలానా మజార్ ఖాస్మీ - ప్రొఫెసర్ నైముద్దీన్

**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు 13,::**ఐ భారత స్వాతంత్ర్య సమరంలో ముస్లింలు కీలక పాత్ర పోషించారు. ఢిల్లీలోని ఇండియా గేట్పై చెక్కబడిన అనేక ముస్లిం వీరుల పేర్లు దీనికి ప్రత్యక్ష సాక్ష్యం అని జామ్యాతుల్ ఉలైమయే హింద్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మౌలానా సయ్యద్ మజార్ ఖాస్మీ, ప్రొఫెసర్ మాజీ జగిత్యాల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ నయీముద్దీన్ ఈ సందర్భంగా వారు తెలిపారు.

**ప్రారంభ ఉద్యమాలు**

స్వదేశీ ఉద్యమం (1905): బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా హిందూ%-%ముస్లింలు కలసి పోరాడారు. ముస్లింలు ఇందులో సక్రియంగా పాల్గొని, బ్రిటిష్ 'విభజించి పాలించే' విధానానికి వ్యతిరేకంగా సంఘీభావం తెలిపారు.సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్: ముస్లింలలో ఆధునిక విద్య, పాశ్చాత్య ఆలోచన, హేతుబద్ధతకు బాట వేసిన సంస్కర్త. హిందూ%-%ముస్లిం ఉమ్మడి పోరాటానికి విభిన్న దృక్పథం ఉన్నప్పటికీ, ముస్లిం సమాజంలో జాగృతి కలిగించారు.

**ప్రధాన ప్రజా ఉద్యమాలు**

ఖిలాఫత్ ఉద్యమం: షౌకత్ అలీ, ముహమ్మద్ అలీ నేతృత్వంలో జరిగిన ఈ ఉద్యమం, స్వాతంత్ర్య పోరాటంలో ముస్లింల ఆధ్వర్యంలోని మొదటి భారీ ప్రజా ఉద్యమంగా గుర్తించబడింది. ఖుదాయ్ ఖిద్మత్‌గార్లు (రెడ్ షర్ట్స్): ఫ్రాంటియర్ గాంధీగా ప్రసిద్ధుడైన ఖాన్ అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్ నాయకత్వంలో ఎన్ డబ్ల్యు ఎఫ్ పి లో సామాజిక సంస్కరణలు, అహింసా పోరాటం జరిగాయి.

**విప్లవకారులు వీరమరణం పొందినవారు**

**అష్ఫాఖుల్లా ఖాన్:** కాకోరి కుట్రలో (1925) పాల్గొని వీరమరణం పొందారు అని బరకతుల్లా: గద్దర్ పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరు, విదేశాల్లో బ్రిటిష్ వ్యతిరేక నెట్‌వర్క్ ఏర్పాటు చేశారు.సయ్యద్ రహమత్ షా: ఫ్రాన్స్‌లో గుప్త విప్లవ కార్యాచరణ.వక్కం అబ్దుల్ **ఖాదిర్:** 1942 “క్విట్ ఇండియా” ఉద్యమంలో పాల్గొని ఉరితీయబడ్డారు అని

**ఉమర్ సుభానీ:** మహాత్మా గాంధీకి ఆర్థిక సహాయం చేసి, స్వాతంత్ర్యానికి ప్రాణత్యాగం చేశారు.హజ్రత్ మహల్, అస్గారి బేగం, బి అమ్మ: ముస్లిం మహిళల్లో స్వాతంత్ర్య సమర వీరాంగనలు.

**ఇతర ప్రముఖ ముస్లిం నాయకులు**

అబుల్ కలాం ఆజాద్, హకీమ్ అజ్మల్ ఖాన్, రఫీ అహ్మద్ కిద్వాయ్, హస్రత్ మోహానీ, ఉబైదుల్లా సింధీ, హుస్సేన్ అహ్మద్ మదనీ, బద్రుద్దీన్ త్యాబ్జీ, జాకీర్ హుస్సేన్, సైఫుద్దీన్ కిచ్లూ, ఆబిద్ హసన్, మౌల్వీ అబ్దుల్ హమీద్ వంటి అనేక మంది ముస్లిం నాయకులు స్వాతంత్ర్యం కోసం హిందూ సహచరులతో కలసి పోరాడారు.

**రాజకీయ నేతలు, ఆలోచనాపరులు**

**ముహమ్మద్ అలీ జిన్నా:** 1920 వరకు భారత జాతీయ కాంగ్రెస్‌లో సభ్యుడు, తరువాత పాకిస్తాన్ సృష్టికి దారితీసిన నాయకుడు.

అల్లమా ముహమ్మద్ ఇక్బాల్: కవి, తత్వవేత్త, ప్రారంభంలో హిందూ%-%ముస్లిం ఐక్యతకు మద్దతు తెలిపినవారు.

హుస్సేన్ షహీద్ సుహ్రావర్ది: ప్రారంభ దశలో కాంగ్రెస్ కార్యకలాపాలలో పాల్గొన్న బెంగాల్ నాయకుడు.

ముహమ్మద్ అలీ జౌహర్, షౌకత్ అలీ: ముస్లింల విముక్తి కోసం గాంధీతో కలిసి పోరాడిన ప్రముఖులు.

**ముగింపు**

1930ల వరకు, భారత ముస్లింలు విభజన భావనకు లోనవక ముందుగా, అవిభక్త భారతదేశానికి అంకితభావంతో, హిందూ సహోదరులతో కలసి జాతీయ ఉద్యమాన్ని నడిపించారు. ముస్లింల త్యాగం, సహకారం భారత స్వాతంత్ర్య చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందని వారు తెలిపారు.

# సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికే పట్టణ కాంగ్రెస్ పర్యటన

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 13 :** తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ సిటీలో ముంపు ప్రాంతాలలో పర్యటించి ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నట్లే ఎల్లారెడ్డిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నిబాబు ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అన్ని వాడలలో ఇంటింటికి తిరిగి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుని అధికారులతో పరిష్కరించడానికి పర్యటిస్తున్నామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.బుధవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిష్టం పల్లి నుండి కిషన్ దాస్ పేట యాదవ కాలనీ ఇందిరమ్మ కాలనీలలో స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసి ఇల్లిల్లు తిరిగి ప్రజల నుండి సమస్యలు తెలుసుకోవడం జరిగిందని వెంటనే సమస్యలను ఎంపీడీవో సత్తయ్య ఈవో ప్రవీన్ లతో మాట్లాడడం జరిగిందన్నారు, విద్యుత్తు పోల్స్ విద్యుత్ లైన్స్ అవసరమున్న చోట సెస్ అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందన్నారు, కిష్టం పల్లిలో కిషన్ దాస్ పేట యాదవ కాలనీలో ఇందిరమ్మ కాలనీలో మురికి కాలువలను రోడ్డుకు ఇరువైపులా పెరిగిన గడ్డిని పరిశీలించడం జరిగిందన్నారు. వెంటనే రోడ్డుకు ఇరువైపులా పెరిగిన గడ్డిని ప్రేంట్ బ్లేడ్ ట్రాక్టర్ తో తొలగించాలని మురికి కాలువలను ఎప్పటికప్పుడు పారిశుద్ధ కార్మికులతో శుభ్రపరచాలని బ్లీచింగ్ పౌడర్తో క్లీన్ చేయించాలని గడ్డి మందులు స్ప్రే చేయించాలని పర్యటన లోనే సంబంధిత అధికారులతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు చెర వానిలో మాట్లాడారు.దోమల వల్ల పిల్లలకు పెద్దలకు విష జరాలు వస్తున్నాయని వివిధ ఆసుపత్రులు జరపీడులతో కనిపిస్తున్నాయి అని వారు చెప్పారు.బి ఆర్ ఎస్ పార్టీ లాగా కాంగ్రెస్ పార్టీ కాదని ప్రజా పాలన అందిస్తున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమన్నారు,ప్రజలు నాయకుల వద్దకు వచ్చి సమస్యలు చెప్పడం కాదు ప్రజల వద్దకు పాలన లాగా మీ ఇంటింటికి మీ వాడవాడకు వచ్చి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుందన్నారు, మీకు అందుబాటులో మేముంటాం మా కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు గుర్రపు రాములు ఎడ్ల రాజకుమార్ బింగి మల్లేశం యాదవ్ ఎస్కే నవాబులు ఉంటారని ఏ సమస్యలైనా వారికి చెప్పండి అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున బాధ్యతగా పరిష్కరిస్తామన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని 14 వాడల్లో షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసేంతవరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పర్యటనలు ఉంటాయన్నారు.ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిర్ల లింగాగౌడ్. బండారి బాల్రెడ్డి.. నంది కిషన్ . ఎడ్ల రాజకుమార్ గుర్రపు రాములు.పందిర్ల శ్రీనివాస్ గౌడ్. గన్న మల్లారెడ్డి.గంట అంజా గౌడ్. పుల్లయ్య గారి తిరుపతి.అంతేర్పుల గోపాల్. బింగి మల్లేశం యాదవ్, కోనేటి పోచయ్య.గంట బుచ్చాగౌడ్. గడ్డం జితేందర్. గంట వెంకటేష్. గొల్లపల్లి ప్రతాపరెడ్డి. మిరియాల కర్ రాజేష్. పయ్యావుల దేవయ్య. పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు నవాబ్. బీపేట రాజకుమార్ సోషల్ మీడియా ప్రతినిధి ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు

# మంథనిలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ




చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 13. మంథని పట్టణంలో హర్ ఘర్ ర్యాలీని పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. కేంద్ర రాష్ట్రశాఖ ఆదేశాల మేరకు మంథని పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో హర్గర్ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి మరియు కొండపాక సత్య ప్రకాష్ పాల్గొన్నారు. ,"ఆజాధికా అమృత్ మహెూత్సవ్"లో భాగంగామంథని పురవీధుల గుండా సాగిన ఈ హర్ ఘర్ తిరంగా ర్యాలీ లో భారీ ఎత్తున వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు మంథని పురవాసులు మరియు వివిధ పార్టీలకు సంబంధించిన కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చందుపట్ల సునీల్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి ఇంటి పైన మువ్వన్నెల త్రివర్ణ పతాకం ఎగరాలి ప్రతి మనిషి గుండెల్లో దేశభక్తి పొంగిపొర్లాలి అంటూ మన దేశ ప్రధానమంత్రి శ్రీనరేంద్ర మోడీ ఈ దేశాన్ని ప్రపంచ స్థాయిలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా మార్చుడానికి ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులనే వాడాలి అంటూ పిలుపునివ్వడం జరిగిందని దానికి మనందరం కట్టుబడి ప్రయత్నం చేయాలని మరియు దేశ ప్రయోజనాల కోసం పార్టీలు పక్కన పెట్టి అందరం ఏకధాటిపైకి వచ్చి ఒకే మాటగా ముందుకు సాగాలని పిలుపునిస్తూ ఆపరేషన్ సింధూర్ తో మన దేశ సత్తా ప్రపంచాన్ని నివ్వరపరిచిందని దేశ ప్రజల రక్షణ కోసం ప్రాణాలర్పించే భారత సైన్యానికి ప్రతి భారతీయుడు వెన్నుదన్నుగా ఉండాలని. ఈనాటి బాలలే రేపటి పౌరులు ఆ పౌరులే రేపటి ఈ దేశ బలమైన దేశభక్తి కలిగిన పునాదిరాళ్లుగా మారాలని... బాల్యం నుంచే పిల్లల్లో దేశభక్తి , పోరాటపటిమ ,బలమైన ఆశయాలు నెరవేర్చుకునే ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని విద్యా సంస్థలకు వినమ్ర సూచన చేస్తూ ఈ కార్యక్రమం విజయవంతం అవడంలో సహకరించిన విద్యాసంస్థలకు మంథని పట్టణ వాసులకు వివిధ పార్టీల కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ ప్రముఖ జర్నలిస్ట్ రాజమౌళి గౌడ్ పాల్గొన్నారు.

## ప్రజల మనిషి శ్రీధర్ బాబుకు
# గౌరవం దక్కడం హర్షనీయం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 13:** మంథని నియోజక వర్గ అభివృద్ధి ప్రదాత ప్రజల మనిషి శ్రీధర్ బాబుకు అలదైన గౌరవం దక్కడం హర్షనీయమని మాజీ ఎంపీపీ కోలేటి మారుతి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు అరుదైన ఘనత లభించింది. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఏఐ టెక్నాలజీ లో... భారత దేశంలో మోస్ట్ ప్రభావితం చేసే 100 మంది వ్యక్తుల్లో టాప్ 7 వ స్థానంలో మంత్రి శ్రీధర్ బాబు చోటు దక్కించుకున్నారు. మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవ దక్కడం పట్ల ఉమ్మడి కమాన్ పూర్ మండల మాజీ ఎంపీపీ కోలేటి మారుతి హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 13 :** విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ కే.రాహుల్ రెడ్డి తెలిపారు.నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో విద్యార్థులతో మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని,డ్రగ్స్ నిరోధానికి తాము కూడా కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాల వినియోగం,విక్రయంనకు సంబంధించి పోలీసులకు సమాచారం అందించి డ్రగ్స్ మహమ్మారి నిరోధానికి విద్యార్థులు, వారితల్లి దండ్రులు, కుటుంబ సభ్యులు, విద్యార్థుల స్నేహితులు కృషి చేయాలని ఎస్ఐ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట పోలీస్ సిబ్బంది ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మూలనకై ప్రతి ఒక్కరు పాటుపడాలి

### -హుజురాబాద్ ఏసిపి మాధవి



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 13:** డ్రగ్స్ రహిత సమాజ నిర్మూలనకై ప్రతి ఒక్కరు పాటుపడాలి హుజురాబాద్ ఏసిపి మాధవి అన్నారు.బుధవారం వీణవంక పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేపించారు. ఏసిపి మాధవి హాజరై మాట్లాడారు. డ్రగ్స్ గంజాయి కి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాలకు ఎవరైనా బానిస అయినట్లయితే పోలీసులకు 1908 సమాచారం ఇవ్వాలని కోరారు. వారి పేరును గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. విద్యార్థులు తల్లిదండ్రుల కల సహకారం చేసే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, ఎస్సై ఆవుల తిరుపతి, పోలీస్ సిబ్బంది విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

# నేత్రదానం ఇద్దరికీ చూపును ఇస్తుంది



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 13.** నేత్రదానం ఇద్దరికీ చూపును ఇస్తుంది అని డాక్టర్ భీష్మ చారి, దేవి లక్ష్మీనరసయ్య మరియు పృథ్వీరాజ్ అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా, బసంతనగర్ కి చెందిన కీ.శే. ఆడెపు ఓదెమ్మ సంస్మరణ సభను వారి స్వగృహం లో నిర్వహించడం జరిగింది.సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ భీష్మాచారి, దేవి లక్ష్మీ నర్సయ్య, పృథ్వీరాజ్ అభినందనలు తెలిపారు. నేత్రదాత కీ.శే. ఆడెపు ఓదెమ్మ సంస్మరణ సభను వారి స్వగృహంలో, సదాశయ ఫౌండేషన్ మండల అధ్యక్షులు భీమనపల్లి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, జిల్లా సలహాదారులు దేవి లక్ష్మీ నర్సయ్య పాల్గొని వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించి జ్ఞాపికను, నేత్రదాత కుటుంబ సభ్యులు భర్త ఆడెపు కొమురయ్య, కొడుకులు %-% కోడండ్లు, ఆడెపు రాజేశం- కవిత, శ్రీనివాస్ - లక్ష్మి, నగేష్ - లలిత, కూతురు అల్లుడు కుందరపు అయిలమ్మ- సారయ్య లకు అందజేసి అభినందనలు ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి ముఖ్య సలహాదారులు రమేష్, ప్రచార కార్యదర్శి వాసు, చింతకింది కనకయ్య, బొడ్డుపెల్లి లక్ష్మన్, మేన మహేందర్, కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డుపై గుంతలు పూడ్చివేత



**చురకలు విలేఖరి, తిమ్మాపూర్ ఆగస్టు 13:** తిమ్మాపూర్ స్టేజి నుంచి తిమ్మాపూర్ గ్రామంలోకి వెళ్లే బీటీ రోడ్డు గుంతలు పడి అద్వానంగా తయారైంది నిత్యం ఈ దారి గుండా వేలాది మంది ప్రయాణిస్తుంటారు గుంతల దారి గుండా ప్రయా ణిస్తూ నిత్యం నరకం అనుభవిస్తున్నారు విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలు రాము తన సొంత ఖర్చులతో మొరం తీసుకువచ్చి గుంతలను పూడ్చివేశారు. రాముకు తిమ్మాపూర్ గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# కల్లెపల్లి బాల్ రాజ్ ఎంఐఎంకు రాజీనామా చేయడం హాస్యాస్పదం

కరీంనగర్, ఆగస్టు 13:-30వ డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు కల్లేపల్లి బాలరాజు ఎంఐఎం పార్టీకి రాజీనామా చేయడం హాస్యాస్పదమని, అతడు ఏ రాజకీయ పార్టీలోకి వెళ్లిన వెనుక బెంచినే గతి అవుతుందని ఎంఐఎం పార్టీ సీనియర్ నేత, 59వ డివిజన్ అధ్యక్షుడు అన్నేమల్ల సురేష్ కుమార్ విమర్శించారు. ఎంఐఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ కుమార్ మాట్లాడుతూ పాత 26వ డివిజన్ లో సామాన్య వ్యక్తిగా జీవిస్తున్న కల్లేపల్లి బాలరాజును తీసుకొచ్చి ఎంఐఎం పార్టీలో చేర్చుకొని సముచిత స్థానం కల్పించి, 2020లో మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ కార్పొరేటర్ టికెట్ ఇచ్చి పోటీ చేయిస్తే, దళిత, ముస్లింలు కలిసి నీకు ఓట్లేస్తే బాల్ రాజు 92ఓట్ల తేడాతో ఓడిపోయాడన్నారు. 2020లో నీ ఓటమికి కారణం ఈరోజు నువ్వు ఏ పార్టీలో చేరబోతున్నావో అదే పార్టీ




నాయకులని, నీ కమ్యూనిటీ వాళ్లే నిన్ను ఓడించారన్న సంగతి మర్చిపోయావా అని ప్రశ్నించారు. బాలరాజుకు ఇంతటి గుర్తింపునిచ్చింది ఎంఐఎం పార్టీ కాదా అని ప్రశ్నించారు. ప్రస్తుతం నువ్వు చేరబోయే పార్టీ నాయకులు నిన్ను ఆనాడు ఎందుకు గుర్తించలేదని, గుండెమీద చెయ్యి వేసుకుని ఆలోచన చేసుకోవాలని మండిపడ్డారు. మొన్నటికి మొన్న నీకు రెండు డివిజన్లలో టికెట్లు కావాలని (బాలరాజు) ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ గారిని కలిసి విన్నవిస్తే దళిత నాయకుడివి అయిన నిన్ను గౌరవించి, పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లి, నీకు అనువైన రెండు డివిజన్లలో పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, కన్నతల్లి లాంటి ఎంఐఎం పార్టీకి, నీ రాజకీయ స్వార్థం కోసం ఎన్నికల ముందట వెన్నుపోటు పొడిచి రాజీనామా చేయడం యావత్తు దళిత జాతికి తలవంపుగా పరిగణించాల్సి వస్తుందన్నారు. పార్లమెంట్ వేదికగా భారత స్వాతంత్ర్య చరిత్రలో ఇప్పటి వరకు పార్లమెంట్ వేదికగా జై భీమ్.. జై మీమ్ అని నినదించిన గొప్ప నాయకుడు బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ అని చెప్పారు గ్రేటర్ హైదరాబాద్ మేయర్ పీఠంపై రెండుసార్లు దళితులను జనరల్ స్థానంలో మేయర్ కుర్చీలో కూర్చుండబెట్టిన చరిత్ర మాజీ ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు దివంగత సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ గారిదేనని చెప్పారు. నీ రాజకీయ ప్రయోజనాల కోసం నువ్వు ఎంతవరకు దిగజారతావో సభ్య సమాజానికి అర్థమైందని, నువ్వు చేరబోయే పార్టీ నాయకులకు సైతం నువ్వెప్పుడూ వెన్నుపోటు పొడిచి వెళతావు వాళ్లు కూడా అర్థం చేసుకుంటారని నీడివిజన్ ప్రజలు కూడా ఆలోచన చేస్తారని నీకు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ నుంచి టికెట్ రాదని వచ్చిన నీకు ఓటమి తప్పదని, ప్రజలు నిన్ను తప్పక ఓడిస్తారని అన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, సిపి, మున్సిపల్ కమిషనర్

చురకలు ప్రతినిధి కరీంనగర్, ఆగస్టు 13 : నగరంలో వరద ప్రభావిత ప్రాంతాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిపి గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ బుధవారం పరిశీలించారు. భారీ వర్షం కురిసినప్పుడు తొందరగా ముంపునకు గురవుతున్న జగిత్యాల రోడ్డు, వన్ టౌన్ ఏరియా, నగరంలో ప్రధాన నాలాలు ప్రవహించే ప్రాంతాలను పరిశీలించారు. వరద నీరు త్వరగా వెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ముంపు సమస్య పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ కు కలెక్టర్ పలు సూచనలు చేశారు. నగరంలో తరచుగా ముంపునకు గురవుతున్న ప్రాంతాల్లో పకడ్బందీగా డ్రైనేజీల నిర్మాణం, నాలాల




ఎత్తు పెంచడం, అసంపూర్తిగా ఉన్న కల్వర్టులను నిర్మించడం తదితర అంశాలపై చర్చించారు. వరద నీరు త్వరితగతిన వెళ్లేందుకు ఉన్న అన్ని మార్గాలను అన్వేషించాలని, వాటికి సంబంధించిన నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జగిత్యాల రోడ్డులో మంజూరైన ప్రధాన నాలా నిర్మాణాన్ని ప్రారంభించాలని, వన్ టౌన్ వద్దగల నాలా పునర్నిర్మాణానికి ఎస్టిమేషన్ సిద్ధం చేయాలని అన్నారు. ప్రధాన నాలాలో ఉన్న పూడికను తొలగించాలని ఆదేశించారు.

**కమాండ్ కంట్రోల్ రూమ్ సందర్శన**

కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిపి గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి పర్యవేక్షించారు. సీసీ కెమెరాల పనితీరును పర్యవేక్షించారు. పోలీస్, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో కంట్రోల్ రూమ్ పర్యవేక్షించాలని అన్నారు. కంట్రోల్ రూమ్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు తెలియజేయాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్ సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

# రైతులు వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 13.రాబోయే మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలి అని పెద్దపల్లి ఎన్ పి డి సి ఎల్ ఎస్ ఇ గంగాధర్ పేర్కొన్నారు.రాబోయే మూడు రోజుల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు, రైతులు విద్యుత్ పట్ల అప్రమత్తంగా పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియా కు తెలిపిన వివరాల మేరకు ఎప్పటి కప్పుడు లోడ్ మానిటరింగ్ చేస్తున్నామని, మెన్, మెటీరియల్ సిద్ధంగా ఉంచుకున్నామని తెలిపారు . మొబైల్ ట్రాన్స్ఫార్మర్ వాహనాలను సిద్ధంగా ఉంచామన్నారు. ఉద్యోగులకు




షిఫ్ట్ విధానంలో 24 గంటల విధులు కేటాయించామని పేర్కొన్నారు. ఎలాంటి విద్యుత్ అంతరాయం ఏర్పడిన పునరుద్దరణ టీంలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. కంట్రోల్ రూములు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఏదైనా సమాచారం కోసం ఫోన్ నంబర్ o918712484198 లో అందుబాటులో ఉంచామన్నారు. రైతులు, వినియోగదారులు సొంతంగా విద్యుత్ కు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితిల్లో నిర్వహించ రాదన్నారు. తె గిపడిన, వేలాడుతున్న, వదులుగా, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదని, ప్రమాదకరంగా ఉన్నటువంటివి గమనించిన వెంటనే సంబంధిత విద్యుత్ సిబ్బందికి, టోల్ ఫ్రీ న%శ%.1912 ద్వారా తెలిపారన్నారు. రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం నాణ్యత లేని వ్యవసాయ పంపు సెట్లను వినియోగిస్తే కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. కరెంటు మోటార్లు, పైపులను, ఫుట్ వాల్వులను ఏమరపాటుతో తాకకూడద న్నారు. వ్యవసాయ పంపు సెట్లను, స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయాలన్నారు. ప్రజలు, రైతులు జాగ్రత్తతో ఉండాలన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి -కలెక్టర్ పమేలా సత్పతి



చురకలు ప్రతినిధి కరీంనగర్, ఆగస్టు 13 డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఐదవ వార్షికోత్సవం సందర్భంగా ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఇక్కడ ఎన్సిసి కేడేట్స్, విద్యార్థులతో కలిసి మాదక ద్రవ్యాలు నియంత్రణకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడి పెడదోవ పట్టకూడదని సూచించారు. కళాశాలలో ఏర్పాటుచేసిన కాన్షియేస్ క్లబ్బులు చురుకుగా పనిచేయాలని అన్నారు. అనంతరం నషాముక్తభారత్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట రామకృష్ణ పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో అత్యవసరం అయితేనే బయటకు రావాలి -కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా



చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , ఆగస్ట్ 13 : ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రాకూడదని ప్రమాదాలకు గురికాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకో వాలని కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా కోరారు. టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు పలు సూచనలు చేశారు. 4 రోజులపాటు భారీ వర్షాలు కురువనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారని, అందువల్ల ప్రజలు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలని,పట్టణంతో పాటు పలు మండలాలు, గ్రామాల ప్రజలు వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదారులపై నుండి దాటవద్దని, శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండవద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్స్ఫర్స్ తాకవద్దని, శివారు ప్రాంతాల్లో చేపల వేటకు ఎవరు వెళ్ళొద్దని సూచించారు. అదే విధంగా రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హోల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశామని, కావున ప్రతి ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకు స్థానిక అధికారులు సిద్ధంగా ఉన్నారని, కానీ అన్నిటి కన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరమైతే, ఏదైనా సంఘటన జరిగితే స్థానిక అధికారులకు సమాచారం అందించి సహాయక చర్యలు పొందాలని కోరారు ప్రభుత్వం సంబంధిత కార్యాలయాలలో అధికారులను అప్రమత్తం చేసిందని ఏదైనా అత్యవసరం అయితే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.